## అమావాస్య సందర్భంగా అన్నదానం...

సేవతో మానవత్వాన్ని చాటిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్...
పేదలు నిరాశ్రయులకు ఆహారం పంపిణీ...
"సేవే పరమో ధర్మం" సందేశంతో కార్యక్రమం...



మెట్ పల్లి ఏప్రిల్ 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అమావాస్య సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేదలు నిరాశ్రయులు భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ ట్రస్ట్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చేపట్టారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తోట అజయ్ పవన్ తరి రాజశేఖర్ హరీష్ బోడ దివాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కువైట్ నుండి ఇంటికి వచ్చిన పిల్లి శ్రీనివాస్..

### రెండు రోజులకే పిల్లి శ్రీనివాస్ హార్ట్ స్టోక్ తో మృతి



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) భీమవరం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పిల్లి శ్రీనివాస్ (46) గత కొన్ని సంవత్సరాలు నుండి కువైట్లో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు విజయ గడువు ముయ్యడంతో రెండు రోజుల క్రితం కువైట్ నుండి ఇంటికి వచ్చాడు శుక్రవారం పొద్దున చాతిలో నొప్పి ఉందని కుటుంబ సభ్యులకు తెలుపగా హుటాహుటిన జగిత్యాల ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలో హార్ట్ స్ట్రోక్తో మృతి చెందారు ఇట్టి విషయం తెలిసిన కుటుంబ సభ్యులు బోధనలు విన్నింటాయి మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు అతి చిన్న వయసులో హార్ట్ స్ట్రోక్ రావడం చాలా బాధాకరమని ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు స్థానికులు కోరుతున్నారు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్డీఓ కు వినతి పత్రం అందజేత



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి తరఫున ఉద్యోగుల వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రెండవ పీఆర్సీని 51 శాతం ఫిట్మెంట్తో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు ఉపాధ్యాయుల కోసం హెల్త్ స్కీమ్ను వెంటనే అమలు చేయాలని కోరారు అదేవిధంగా పదమూడు వేల పైచిలుకు ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని పేర్కొన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) ను అమలు చేయాలని అలాగే ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు కుమారస్వామి (టీఎన్జీవో కోరుట్ల అధ్యక్షులు) సంపత్ (ప్రధాన కార్యదర్శి) నునావత్ రాజు (టిజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు) జిపిఓ జిల్లా అధ్యక్షులు రాకేష్ రుద్ర మాణిక్యం ట్రెజరీ అధికారినీ లావణ్య ఏఈ షిరాజ్,ప్రభు అబ్దుల్ వాజిద్ నవీన్ పూర్ణచందర్ సర్తాజ్ దామోదర్ రాజేష్ వినోద్ నారాయణ రత్నాకర్ సృజన్ నగేష్ శ్యామ్ గోపి వైశాలి అనూష గంగాధర్ మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కూరగాయలు ఆయిల్ సాగు పై శిక్షణ కార్యక్రమం...

జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ ఉద్యాన సహకార శాఖ ఆధ్వర్యంలో కూరగాయల స్వచ్ఛంద సహాయకులు (వెజిటేబుల్ వాలంటీర్లు ) సహకార శాఖ కార్యదర్శులకు క్రిషి సఖిలకు కూరగాయల సాగు ఆయిల్ పామ్ సాగు ఆయా శాఖల నుండి అమలయ్యే ప్రభుత్వ పథకాల మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ వానాకాలంలో దొడ్డు రకాలకు బదులు సన్నరకం వరి రకాలు వేయాలని యూరియా వాడకం తగ్గించి నానో యూరియా నానో డిఏపి వాడాలని రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులు అవలంభించాలని తెలిపారు వరిలో చీడపీడలు రాకుండా చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి లత కూరగాయల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడంతో పాటు రైతులు పండించిన పంటలను జిల్లాకే పరిమితం కాకుండా హైదరాబాద్ వంటి నగరాలకు కూడా ఎగుమతి చేయాలని సూచించారు ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయబడే వివిధ ప్రభుత్వ పథకాలు సబ్సిడీ వివరాలు ఆయిల్ పామ్ తదితర వివరాలను ఉద్యాన అధికారులు వివరించారు ఎం ఐ డి హెచ్ పథకం ద్వారా కొత్తగా పండ్ల తోటలు పెట్టుకునే రైతులకు కూరగాయ రైతులకు పూల సాగు చేపట్టే రైతులకు సబ్సిడీ ఇవ్వబడునని ప్రభుత్వ ఉద్యాన నర్సరీ ములుగు నుండి కూరగాయ నారును ఉచితంగా సరఫరా చేయబడునని వివరించారు

# ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ అండ్ ఫస్ట్ ఎడ్ కీలకం...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యత...**
**రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రహ్ వీర్ పథకం ద్వారా 25 వేల రూపాయల పారితోషికం...**
**అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఫస్ట్ రెస్పాండర్స్కు సిపిఆర్ అండ్ ఫస్ట్ ఎడ్ శిక్షణ...**



జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫస్ట్ రెస్పాండర్స్కు సిపిఆర్ అండ్ ఫస్ట్ ఎడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది ఈ శిక్షణలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న దుకాణాలు హోటళ్లు పంక్చర్ షాపులు పెట్రోల్ బంకులు నిర్వహించే వ్యక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి ప్రథమ చికిత్స అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని ఈ సమయంలో సరైన చికిత్స అందిస్తే అనేక ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించి ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని సూచించారు సోషల్ మీడియాలో చూసి సరైన అవగాహన లేకుండా సిపిఆర్ ప్రథమ చికిత్స చేయడం వల్ల మరింత ప్రమాదం సంభవించే అవకాశముందని అందుకే శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా గ్రామ స్థాయిలో సిపీఆర్ అండ్ ఫస్ట్ ఎడ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను అవసరమైన సమయంలో వినియోగించి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు లిరోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే "రహ్ వీర్" పథకం ద్వారా 25 వేల పారితోషికం...లి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యత గల పౌరులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ్ వీర్" పథకం ద్వారా 25 వేల రూపాయల నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని ఎస్పీ తెలిపారు ప్రమాదం జరిగిన తొలి గంట "గోల్డెన్ అవర్"లో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు పోలీస్ కేసుల భయం కారణంగా కొందరు సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని గుడ్ సమారిటన్ చట్టం ప్రకారం సహాయం చేసిన వారికి ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం ఇచ్చి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యక్రమంలో భాగస్వామి కావాలని కోరారు ఈ సందర్భంగా వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు స్పృహ తప్పిన పరిస్థితులు ఎండ దెబ్బ పాము కాటు గుండెపోటు వంటి సందర్భాల్లో అందించాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ శ్రీలత డాక్టర్ శ్రీనివాస్ రాజేందర్ సుదీర్ లవ కుమార్ శ్రీకాంత్ డిసిఆర్బి సబ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ఫస్ట్ రెస్పాండర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం..

**జగిత్యాలలో త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం..**
**లక్ష్మీపూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**
**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రాంకీ గ్రూప్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి విగ్రహాన్ని బక్సెట్ బాల్ కోర్టును ప్రారంభించి పదవి విరమణ చేస్తున్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ మద్దెల సరోజ గంగారం దంపతులకు శుభాకాంక్షలు తెలిపి సరస్వతి మాత విగ్రహ దాత ఎడమల తిరుపతిరెడ్డిని సన్మానించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కెనగోల కేంద్రాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అదనపు తరగతి గదుల కు మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి చలిగల్ వద్ద స్థలం కేటాయింపు చేస్తామని 200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మాణం ఇంటిగ్రేటెడ్ స్కూల్ చేపట్టబోతున్నామని రాష్ట్రంలో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్య అందిస్తామని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు చదువుతోనే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని మంత్రి తెలిపారు వచ్చే విద్యా సంవత్సరంలో జూన్ లో స్కూల్స్ ప్రారంభానికి ముందు విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు పుస్తకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు జగిత్యాల నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లిసీడ్ ప్లాంట్ తో సహకరించండి..లి జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పాటు చేయవలసిన సీడ్ ప్లాంట్ నిర్మాణం పూర్తి అవ్వడానికి సహకరించాలి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు లక్ష్మీపురం గ్రామం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే అన్నారు సీజన్ కు అనుకూలంగా పంటలు పండిస్తూ ఊరు పేరుకు తగ్గట్టు రాణిస్తున్నారని ఎమ్మెల్యే గ్రామస్తులను అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఘాజంగి నందయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ డీఈఓ రాములు ఎంపీడీవో రమాదేవి తహసిల్దార్ హాకిం ఎంఈఓ గంగాధర్ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు కట్ట రాజేందర్ సర్పంచ్ కవితా ఉపసర్పంచ్ సత్తిరెడ్డి నాయకులు సమండ్ల శ్రీనివాస్ బాల ముకుందం సర్పంచ్ శంకర్ మాజీ సర్పంచ్లు చెరుకు జాను గర్వందుల గంగన్న తిరుపతిరెడ్డి పీఆర్టీయూ అధ్యక్షులు ఆనందరావు మహిళా సంఘం నాయకురాలు సత్తవ్వ గ్రామ మండల నాయకులు గ్రామస్తులు విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు లిమక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం..లి మక్కజొన్న రైతులకు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించాలని ప్రభుత్వం తరపున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసర గ్రామాల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

## అమావాస్య రోజున అన్నదానం పరమోత్తమం...

**ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి...**
**సందేశంతో అన్నపూర్ణ అమావాస్య సేవ మహోత్సవం విజయం...**



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం భక్తి సేవ సమర్పణకు ప్రతీకగా విశేషంగా ఆకట్టుకుని విజయాన్ని సాధించింది తేదీ 17 4 2026 శుక్రవారం జరిగిన ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి విచ్చేసి తమ అమృత హస్తములతో కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా శ్రేష్ఠమైన దానం ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం అంటే దేవునికి నైవేద్యం సమర్పించినట్లే అమావాస్య రోజున చేసే ఈ సేవ పితృదేవతలను సంతృప్తి పరచి కుటుంబాలకు శాంతి శ్రేయస్సు తీసుకొస్తుందని అన్నారు వారి ఈ సందేశం భక్తులలో సేవాభావాన్ని మరింత పెంపొందించింది కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు పాలెపు కార్తీక్ భరద్వాజ్ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ అన్నపూర్ణ మాత పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ ప్రారంభమై సుమారు 1200 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు ఎవరూ ఆకలితో ఉండకూడదనే మహత్తర సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పితృదేవతల తృప్తికి అంకితమై సమాజంలో సేవా స్ఫూర్తిని మరింత బలపరిచింది అన్నప్రసాదం స్వీకరించిన ప్రతి భక్తుడి ముఖంలో కనిపించిన సంతృప్తి ఆనందం ఈ సేవ యొక్క నిజమైన విజయంగా నిలిచింది ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఈ అన్నప్రసాద సేవను భవిష్యత్తులో కూడా ప్రతి అమావాస్య రోజున నిరంతరంగా కొనసాగిస్తూ మరింత విస్తృతంగా ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు కమిటీ సభ్యులు స్వచ్ఛంద సేవకులు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు స్వచ్ఛంద సేవకులు ఆలయ అర్చకులు నిర్వాహకులందరికీ సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్ కోశాధికారి మంచాల రమేష్ కమిటీ సభ్యులు శ్రీపతి రమేష్ పల్లెర్ల మహేందర్ కముటం సదాశివ కట్కం రంజిత్ మంచాల రాజలింగం మహాదేవ స్వామి ఆలయం అధ్యక్షులు చెన్నవేని రాములు స్వచ్ఛందంగా సేవకులు అదువాల ప్రభాకర్ అలిమి బుచ్చన్నా అల్లాడి మహేష్ ఆడెపు నరేష్ గెల్లె గంగాధర్ గెల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హైవే--63 (ఎన్ హెచ్-63) వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ...

ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత




జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం లోని పోరండ్ల గ్రామ పరిధిలోని నేషనల్ హైవే--63 (ఎన్ హెచ్-63) వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించబడింది ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ ప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించి సంబంధిత భూసమస్యలు సరిహద్దులు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు స్థానిక రైతులు భూ యజమానుల నుండి అభిప్రాయాలు ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు భూ రికార్డుల సరిదిద్దడం అవసరమైన ధృవపత్రాల జారీ చట్టబద్ధమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా సమర్థవంతంగా సేవలు అందించడానికి చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు ఈ పరిశీలనలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్ రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎంప్లాయిస్ జేఏసీ పోరుబాట




జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ఎంప్లాయిస్ జేఏసీ పోరుబాట పట్టిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి లుతెలిపారు శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిమును రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కిమును అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారుల కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టామని అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లత కు టీఈ జేఏసీ జిల్లా చైర్మన్ ఎం నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు తెలంగాణ ఉద్యోగులకు 2వ పిఆర్సీ అమలు కోసం వేసిన శివశంకర్ కమిటీ నివేదిక తెప్పించుకుని 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని 13 వేల పై చిలుకు ఉన్న పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంలో వెంటనే విడుదల చేయాలన్నారు ఉద్యోగుల హెల్త్ ఎంప్లాయిస్ స్కిమును అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చెపట్టినట్లు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ పి అశోక్ రావు ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివనందం మెట్ పల్లి అధ్యక్షులు కె మురళి జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ సయ్యద్ యూసుఫ్ ఎక్బల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పై తేజస్వి సూర్య వ్యాఖ్యలను అర్థరహితం..

తేజస్వి సూర్య వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం...
కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం వట్ల బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య చేసిన అర్థరహితమని ఆయన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు శుక్రవారం పత్రిక విలేకరులతో టెలిఫోన్ ద్వారా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ఏర్పాటు సమయంలో తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని ఈరోజు అదే బిజెపి పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు అనేది దేశ విభజన సమయంలో పాకిస్తాన్ ఏర్పాటు చేసినట్టుగా చేశారని అనడం తెలంగాణ పట్ల భారతీయ జనతా పార్టీకి ఆ పార్టీ నాయకులకు ఉన్న అభిప్రాయాన్ని సూచిస్తుందని రాష్ట్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ 8 మంది పార్లమెంట్ సభ్యులు 8 మంది శాసనసభ్యులు కూడా మౌనం వహించడం దీన్ని సమర్థిస్తున్నట్లు కాదా అని అన్నారు ముఖ్యంగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ దీన్ని ఎందుకు ఖండించడం లేదని జువ్వాడి కృష్ణారావు అన్నారు తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం అంటే తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని అవమానించడమేనని కృష్ణారావు అన్నారు పార్లమెంటు రికార్డుల నుంచి ఈ వ్యాఖ్యల్ని తొలగించాలని కోరారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీకి సంబంధించినటువంటి పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ఈ వ్యాఖ్యల్ని ఖండించి తెలంగాణ వట్ల తమకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఉందని జువ్వాడి కృష్ణారావు అన్నారు

# మీడియా రంగంలో మహిళల ప్రాధాన్యత పెరగాలి

**-చిన్న మధ్య తరహా పత్రికలను ప్రోత్సహించాలి**
**-పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి**
**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**



హైదరాబాద్ వుదయం ప్రతినిధి ఏప్రిల్ 17: మీడియా రంగంలో మహిళలకు మంచి అవకాశాలున్నాయని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని పాత్రికేయ వృత్తిలో రాణించాలని సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వనస్థలిపురంలోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మహిళా జర్నలిస్టు యాదమ్మ నేతృత్వంలో వెలువడుతున్న "జన సమయం" పక్ష పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రింట్ పత్రికలకే పరిమితమైన మీడియా రంగం ఇప్పుడు ఎలక్ట్రానిక్ రంగంతో విస్తరించి సమాచారం వేగవంతమైందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వచ్చిన టీవీ, సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ మీడియా వల్ల పత్రిక రంగం ప్రజాదరణ కోల్పోకుండా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్న,మధ్య తరహా పత్రికల పట్ల కక్షసాధింపు ధోరణి అవలంభిస్తుందని,ఈ వైఖరి సరైంది కాదని అన్నారు. పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని,పవిత్రమైన జర్నలిజం వృత్తిని అపవిత్రం చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు.పత్రికా రంగంలో ఒక మహిళా జర్నలిస్టు ధైర్యంతో పక్ష పత్రికను నడిపందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏ పత్రికైనా ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలు, వార్తా కథనాలతో ప్రజాధరణ పొందేటట్లు కృషి చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పలుచోట్ల స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేసిన

**వైస్ చైర్మన్ మాల నర్సింహులు కౌన్సిలర్ శివ**



అలంపూర్ ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు గుండా వెళ్లే అయిజ - ఏక్లాస్ పురం ప్రధాన రహదారిపై వాహనదారులు విపరీతమైన వేగంతో ప్రయాణిస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరిగాయి. గతంలో జరిగిన పలు సంఘటనల్లో చిన్నారులు, వృద్ధులు తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. మరోసారి ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు సూచన మేరకు, 9వ వార్డు కౌన్సిలర్ శివ ప్రత్యేక చొరవతో వార్డులోని మూడు కీలక ప్రాంతాలైన జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ ఆవరణలో, శ్రీశ్రీశ్రీ గరుడ ఆంజనేయ దేవస్థానం ముందు, పాత బస్టాండ్ సమీపంలో శుక్రవారం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. ఈ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులు, భక్తులు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించిన వైస్ చైర్మన్‌కు, కౌన్సిలర్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అస్సాం సీఎం పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

దుబ్బాక, ఏప్రిల్ 17(వుదయం ) జాతీయ దళిత నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారిపై దాడి చేసి చంపేస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమాంత్ బీస్వా శర్మ చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓ నాగేశ్వరరావుకు ఫిర్యాదు అందజేసి, అస్సాం సీఎం హిమాంత్ బీస్వా శర్మపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దళితుల గౌరవాన్ని కించపరిచేలా ఎవరు వ్యాఖ్యలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిట్‌బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాల్వ నరేష్, రాష్ట్ర నాయకులు మండల యాదగిరి, దుబాసి సంజీవ్, బక్కయ్య, రమేష్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసు రెడ్డి, మల్లన్నగుట్ట డైరెక్టర్ బాసం మధు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ తహసీల్దార్‌కు వినతి**



బెజ్జంకి,ఏప్రిల్17(వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ఉపాధ్యాయులు మరియు ఉద్యోగ సంఘాల నాయకులు తహసీల్దార్ శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, ఓపీఎస్ పునరుద్ధరణ వంటి ప్రధాన డిమాండ్లను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని తమ సమస్యలను తహసీల్దార్‌కు వివరించారు.

# అదనపు కలెక్టర్ నర్సింగరావు కి వినతి పత్రం అందించిన

**జాయింట్ యాక్షన్ కమిటీ**



గద్వాల ఏప్రిల్ 17 (వు దయం ప్రతినిధి) తెలంగాణ టీచర్ యూనియన్ సంపూర్ణ మద్దతు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ టీచర్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని, పిఆర్సి జూన్ రెండో తారీకు లోపు పెండింగ్ బకాయిలన్నీ, హెల్త్ కార్డులు వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రస్థాయిలో ఉద్యమ చేయడానికి వెనకాడమని డిమాండ్ చేశారు. అలాగే స్వతంత్రం భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించి లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చాలని హెచ్చరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగుల ఉద్యమ బాట పడతారని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ టీచర్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న, ఉపాధ్యాయుల బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దామరగిద్దలో న్యూట్రిషన్ హెల్త్ క్యాంప్ ప్రారంభం

**గ్రామస్తులకు ఆరోగ్య సేవలు అందుబాటులో**



చేవెళ్ల ఏప్రిల్ 17 (వుదయం) చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శుక్రవారం దామరగిద్ద గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు న్యూట్రిషన్ హెల్త్ ఆయుర్వేదిక్ క్యాంప్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 9వ వార్డు కౌన్సిలర్ తాళ్ళపల్లి నర్సింలు ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో కేవలం రూ.200కే 39 రకాల కంప్యూటరైజ్డ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ ఆరోగ్య శిబిరం రేపు కూడా కొనసాగనుండటంతో మరింత మంది పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాల వెంకటయ్య, దొడ్డి సత్తయ్య, అక్నాపురం నర్సింలు, దొడ్డి మల్లేష్, ఎర్రవల్లి శంకరయ్య, బోడ పవన్, బోడ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల చెల్లింపుపై ఉద్యోగుల నిరసన

**నల్ల బ్యాడ్జీలతో ఆందోళన -- అధికారికి వినతి పత్రం సమర్పణ**



చేవెళ్ల,ఏప్రిల్ 17(వుదయం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేవెళ్ల డివిజన్‌లోని రాజస్వ మండల అధికారి కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ా=జ ను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ణూా బిల్లులను తక్షణమే చెల్లించాలని, అలాగే ఉద్యోగుల అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ డిమాండ్లను తెలియజేస్తూ రాజస్వ మండల అధికారి గారికి వినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణయ్య బోయిని, డిప్యూటీ తహసీల్దార్లు రాజశేఖర్, రాజేందర్, రాకేష్, సీనియర్ సహాయకుడు దుర్గేష్, జూనియర్ సహాయకులు, +ూాలు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజోళి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోళి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, పంట నాణ్యతను పరిశీలించారు. మద్దతు ధరతోనే రైతుకు మేలు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకోవాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు బానిసై లక్ష్యాలను వీడొద్దు: ప్రొఫెసర్ అనిత అబ్రహం

**గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "సోషల్ మీడియా - యువత"పై వెబినార్**
**ముఖ్య వక్తగా నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు**
**తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి**



గజ్వేల్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) నేటి యువత సోషల్ మీడియాకు బానిసై తమ జీవిత లక్ష్యాలను నిర్లక్ష్యం చేస్తూ, సొంత ఉనికిని కోల్పోతున్నారని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల సోషల్ సైన్సెస్ డిపార్ట్మెంట్ మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "సోషల్ మీడియా ట్రాన్స్‌ఫార్మింగ్ యూత్ కల్చర్" అనే అంశంపై శుక్రవారం రాష్ట్రస్థాయి వెబినార్ నిర్వహించారు. ఎంజాయ్‌మెంట్ కాదు.. విద్యకే ప్రాధాన్యత ఇవ్వాలి: ఈ వెబినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన నేషనల్ యూత్ అవార్డు గ్రహీత, కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆకులపల్లి మధు మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్య, ఉద్యోగం, వినోదం అనే మూడు అంశాలు ఉన్నప్పటికీ, యువ నిర్లక్ష్యానికి లోనవుతున్నారని, దీనివల్ల టెన్త్, ఇంటర్ స్థాయిలోనే విద్యాభ్యాసానికి స్వస్తి పలుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మానవ సంబంధాలను మరవొద్దు: వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాయలో పడి యువత తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిసరాలను మర్చిపోతున్నారని మధు పేర్కొన్నారు. ఎప్పుడైతే విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ, సోషల్ మీడియాను పరిమితం చేసి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తారో, అప్పుడే వారి జీవితం సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ ఆన్లైన్ వెబినార్‌లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం.ఎం.లక్ష్మి, వెబినార్ కన్వీనర్ డాక్టర్ బి. మురళీధర్, కో-కన్వీనర్ బి. కస్తురిబాయ్, డాక్టర్ డి. సుజాత, డాక్టర్ వి. జయరాజులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెబినార్‌ను విజయవంతం చేశారు. సాంకేతికతను జ్ఞాన సముపార్జనకు వాడుకోవాలే తప్ప, అది మన జీవితాలను శాసించే స్థాయికి వెళ్లకూడదని, యువత సోషల్ మీడియా బంధనాల నుండి బయటపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ వెబినార్ వేదికగా వక్తలు పిలుపునిచ్చారు.

# పాడి పశువుల పథకాల నమోదుకు 23వ తేది వరకు పొడిగింపు

గద్వాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) యస్సి యాక్షన్ ప్లాన్ క్రింద పాడి పశువుల పథకాల నమోదు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 పథకాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ పాడి పశువుల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ ాదీవీమీ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రంలో రెండు సెట్లుగా సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు.

# రేణుక ఎల్లమ్మ లక్ష్మి అలంకారంలో ప్రత్యేక పూజలు



జిన్నారం ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రంలో గల రేణుక ఎల్లమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళకరమైన శుక్రవారం అమావాస్య సందర్భంగా లక్ష్మీ మాతగా అమ్మవారిని ముస్తాబు చేశారు. కుంకుమార్చనలు అభిషేకాలతో ఆలయ అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- బొల్లారంలో మోడల్ స్కూల్ టీచర్ల నిరసన**



జిన్నారం ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) టీజీఈజేఏసీ పిలుపు మేరకు బొల్లారం మోడల్ స్కూల్ టీచర్ల ఎం ఎస్ టి యు పలు డిమాండ్లతో నిరసన చేపట్టారు. గురువారం బొల్లారం డివిజన్లోని తెలంగాణ మోడల్ స్కూల్స్ లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనకు దిగారు. టీచర్లకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని, ఈ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. అలాగే పీఆర్సీ ప్రకటన, టీజీటీ లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విఠల్, శ్రీకాంత్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు (వుదయం) తిరుమల శ్రీవారిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆర్థిక అభ్యున్నతి సాధించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు సీనియర్ నాయకులు విజయ్ కుమార్, అశోక్, చంద్రశేఖర్, ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు.

# అర్హులైన వారందరికీ సదరన్ సర్టిఫికెట్ ల మంజూరు.

**జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ .**




అర్హులైన వారందరికీ సదరం సర్టిఫికెట్ మంజూరు అయ్యేలా సంభందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఛాంబర్ లో సదరం క్యాంపుల నిర్వహణ, యుడిఐడి పోర్ట్ లో అప్లోడ్ పై డిపిఎం, ఏపీఎంలతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... సదరం సర్టిఫికెట్ కొరకు చేసుకున్న దరఖాస్తులన్నీ యూడిఐడి పోర్టులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. సదరం క్యాంపుకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తక్కువ మంది క్యాంపులకు హాజరవుతున్నారనే విషయాన్ని అదనపు కలెక్టర్ గుర్తించారు. ఆధార్ సర్టిఫికెట్ కొరకు స్లాట్ బుక్ చేసిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇచ్చి క్యాంపులకు హాజరు అయ్యేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఏ ద్వారా చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ఆయన ఆరా తీశారు. సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిప్యూటీ డిఆర్డిఏ నర్సింలు, డిపిఎం మహేష్, ఏపిఎంలు పాల్గొన్నారు.

## చైర్మన్లను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**భూపాలపల్లి ఏప్రిల్ 17 (వుదయం విలేకరి):**
భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ గ్రంధాలయం చైర్మన్ కోట రాజబాబు లను శుక్రవారం మహాదేవపూర్, కాటారం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు ఇటీవల భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బుర్ర కొమురయ్య గౌడ్ ను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు
ఈ కార్యక్రమంలో పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్ ధన్వాడ సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్ చింతకాని ఉప సర్పంచ్ కాటరపు రాకేష్ గౌడ్ అంబటపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరిగెల కృష్ణమూర్తి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు
### గ్రామ సర్పంచ్ పెసరు రాణి



**ఖానాపురం, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**
గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ పెసరు రాణి గ్రామంలోని రైతులకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని పశు వైద్య శిబిరాన్ని పశువైద్యాధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి తో కలిసి సర్పంచ్ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరసింహాచారి, రైతులు గ్రామస్తులు లాదినేని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**ఇన్చార్జి ఎంపీడీవోకు వినతి పత్రం**
**ఖానాపురం, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**
తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రమును మండల కార్యదర్శులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా జేఏసీ పిలుపుమేరకు మండల కార్యదర్శులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## దప్పిక తీర్చే చలివేంద్రం మానవత్వానికి నిదర్శనం




**బోలోనిపల్లిలో అభిరామ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం**
**నల్లబెల్లి, ఏప్రిల్ 17 (వుదయం):**
ఎండలు మండిపోతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆర్షణపల్లి గ్రామ సర్పంచ్ సిద్ధ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బోల్లోనిపల్లి బస్టాండ్ సెంటర్లో కీర్తిశేషులు శ్రీ బోళ్ల అభిరామ్ జ్ఞాపకార్థం, గ్రామ ఉపసర్పంచ్ బోళ్ల సర్వేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.వేసవిలో పాదచారులకు,ప్రయాణికులకు తాగునీరు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. తన కుమారుడి జ్ఞాపకార్థం ఉపసర్పంచ్ సర్వేశం చేస్తున్న ఈ కృషి స్ఫూర్తి దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిక్కనూరు సుమన్, పెంబర్తి శ్రీనివాస్, భూమ సురేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చలివేంద్రం ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వ్యక్తిగత విషయాలు మాట్లాడడం విజ్ఞతకు నిదర్శనం



**మహాదేవపూర్ ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :**
వ్యక్తిగత విషయాలు మాట్లాడడం బి ఆర్ ఎస్ నాయకుల విజ్ఞతకు నిదర్శనం అని కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏమి తెలుసుకోకుండా కేవలం మోహన్ శర్మ సహజీవనం చేస్తున్నాడు అని మాట్లాడడం సరికాదని హితవు పలికారు. తనకు సంబంధించిన పాత పోటోలు చూపించి అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత 2015 లో సహజీవనం చేస్తున్న సమయంలో మీ నాయకుడు తనపై ఉన్న నమ్మకంతో ఆనాడు కూడా కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఇచ్చారు అని గుర్తు చేశారు.మా నాయకుడిని ఢీకొనలేక హిందూ ధర్మాన్ని అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించడం సరికాదని పేర్కొన్నారు. కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి ఇచ్చాడనే అక్కసుతో మూర్ఖపు మాటలు మాని మాతో పోటీ పడండనీ సూచించారు.
పవిత్ర పుణ్యక్షేత్ర సేవలు చేయడానికి అన్ని విధాలుగా ఆలోచించాక మాత్రమే పదవి ఇస్తారని గతంలో మీ నాయకుడు,ప్రస్తుతం మా నాయకుడు ఇవ్వడం నా వ్యక్తిగత జీవితానికి నిదర్శనమని తెలిపారు.

## పిఆర్సి నివేదికను తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్ తో తక్షణమే అమలు చేయాలి




**తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు భారీ నిరసన ప్రదర్శన**
**తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు**
**కొత్తగూడ, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**
పిఆర్సి నివేదికను తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్ తో తక్షణమే అమలు చేయాలని టీజీఈజేఏసీ మహబూబాబాద్ కోచైర్మన్ నెల్లుట్ల భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్జీవోల జేఏసి (టీజీఈజేఏసీ ) రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఈజేఏసీ మహబూబాబాద్ కోచైర్మన్ నెల్లుట్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.జూన్ 2వ తేదీలోపు పీఆర్సీ (పి ఆర్ సి ) నివేదికను తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్‌తో తక్షణమే అమలు చేయాలన్నారు. పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని. నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు.మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.ఈ సందర్భంగా నాయకులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు వాసం వీర స్వామి, ఈ. చంద్రయ్య, ఏస్ . కృష్ణ, పి. రామచందర్, టీ. రమేష్, నరసింహారావు, చాట్ల పోట్టయ్య, జె. జమ్మేలాల్, కల్తీ ఎల్లయ్య, మండల పరిధిలోని అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తమ హక్కులు,డిమాండ్ల సాధన కోసం ఉద్యమ బాట




**చెన్నారావుపేట ఏప్రిల్ 17 ( వుదయం న్యూస్ ప్రతినిధి)**
చెన్నారావుపేటమండలంలోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు అందరు కలిసి. ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ , నినాదాలు చేస్తూ మండల విద్యా వనరుల కేంద్రం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ తీసి మండల తహసిల్దార్ గారికి మెమోరండం అందించడం జరిగింది. ఉద్యోగుల ముఖ్య సమస్యలైన పిఆర్సి రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షనర్ల ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, 2004 తర్వాత నియామకం పొందిన ఉద్యోగులు లకు శాపం అయినటువంటి పెన్షన్ విధానం అయిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ అయిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఈ పెట్టుబడుల పెన్షన్ భ్రతకంతా టెన్షన్ ల ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియుటీఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేందర్ గౌడ్ భానోతు వెంకన్న, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భద్రయ్య ఉమా శంకర్ గార్లు, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పత్తి నరసింహారెడ్డి, టీవీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు నరేందర్ శ్రీనివాస్ గురుమూర్తి రెవెన్యూ శాఖ ఉద్యోగులు రషీద్, అంకూస్, బిక్షపతి మమత, అంజద్ ఖాన్ , రాజేందర్ సామ్రాట్ రాజు గ్రామ పాలనా అధికారులు చెన్నారావుపేట మండల విద్యాధికారి పాపమ్మ అవినాష్ లక్ష్మి పరుపాటి సుధాకర్ రెడ్డి, హరి పోలేపల్లి రవి అనిల్ మరి రాజు ప్రభాకర్ రావు తగరం యాకయ్య అజ్మీర స్వామి బోదరాజు, రత్నాసింధూర్ సుదర్శన చారి వెంకటేశ్వర్లు రాజు పరమేశ్వర్ బొమ్మెర సతీష్ సుష్మ పద్మ రజిత తదితరులు అశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అనాధ పిల్లలకు 5000 రూ.ల ఆర్థిక సాయం చేసిన
## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ,సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



**ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 ఆర్థిక సాయం.**
**చెన్నారావుపేట ఏప్రిల్ 17. (వుదయం న్యూస్ ప్రతినిధి):**
చెన్నారావుపేట మండలం లోని ఉప్పరపల్లి గ్రామనికి చెందిన కుక్కల సింధు రమ్య ఇద్దరు పిల్లలు నాడు తల్లి నేడు తండ్రి ని కోల్పోయిన సంఘటన తెలుసుకున్న చెన్నారావుపేట మండల కేంద్రం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంది శ్వేతా కృష్ణ చైతన్య రెడ్డిలు 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా 5000 ల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంది రవి చైతన్య రెడ్డి ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టె తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బల్గూరి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెరుమండ్ల మల్లారెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట బిక్షపతి, కుక్కల సాంబయ్య ,పెండ్లి ప్రభాకర్ ,రాహిమోద్దీన్, కాసాని రాజు ,పోగుల అశోక్ ,కాసాని సతీష్, వల్లెపు మహేందర్ రెడ్డి, పెరుమండ్ల సుదర్శన్ రెడ్డి ,ఉప్పరపల్లి సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి అశోక్ ఉప్పునూతల రాజు గూగులోత్ నాని పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను బలోపేతం చేయాలి



**బడిబాటను విజయవంతం చేయాలి**
**గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్**
**కొత్తగూడ ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి ):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలలు మరియు వసతిగృహాలను సమగ్రంగా బలోపేతం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ ) దేశిరామ్ నాయక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కొత్తగూడలోని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏటీడీవోలు, పి.ఎం.ఆర్.సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఎస్.సి.ఆర్.పిలు మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.వచ్చే విద్యా సంవత్సరం (202627) గిరిజన సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 'సంక్షేమ వారం' కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని రోజువారీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యే లోపు 'బడిబాట' కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి గిరిజన బిడ్డను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు .ఈ సమీక్షా సమావేశంలో ఏటీడీవోలు భాస్కర్, ఉపేందర్, ఏసీఎం రాములు, జి.సి.డి.ఓ విజయ, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార్, డి.ఆర్.పి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సోమని, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఎస్.సి.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడలో వైభవంగా హనుమాన్ ఉత్సవాలు




**ఎస్సైకి ఆహ్వానం పలికిన హనుమాన్ స్వాములు**
**కొత్తగూడ, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి ):**
కొత్తగూడ మండల కేంద్రంలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు సంబంధించి హనుమాన్ స్వాములు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఏప్రిల్ 21న హనుమాన్ ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరగనుంది. అలాగే ఏప్రిల్ 22న మండలకేంద్రంలో పురవీధుల్లో హనుమాన్ నగర సంకీర్తన నిర్వహించనున్నారు. భక్తుల కోలాహలం, భజన కీర్తనలతో ఈ కార్యక్రమం కనువిందుగా సాగనుంది.ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ, హనుమాన్ సేవా సమితి ప్రతినిధులు మరియు హనుమాన్ మాలధారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైని కలిసి కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు."భక్తిభావంతో నిర్వహించే ఈ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని" నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గంగాపురపు బిక్షపతి, కల్లూరి కృష్ణ చారి, నాగబెల్లి శోభన్ గట్ల శ్రీను, గూడూరు దుర్గాప్రసాద్, ప్రశాంత్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి : ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



**అరైవ్ అలైవ్ ప్రచారానికి ప్రజల మద్దతు**
**హసన్ పర్తి ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి):**
రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ చేరాలు ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను వివరించారు.
సుమారు 100 మందికి డాక్టర్ రమేష్ సహకారంతో హెల్మెట్స్ అందచేయటం జరిగింది. గ్రామస్తులు పాల్గొని రోడ్డు భద్రత పై ప్రమాణం చేశారు. గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. హెల్మెట్‌ను ధరించడం వల్ల వారి ప్రాణాలకు, బంగారు భవితకు రక్షణ కల్పించిన వారమవుతామన్నారు.మనం ధరించే హెల్మెట్ వల్ల అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకం కావచ్చు, ఆ ప్రమాదం నుండి మనల్ని రక్షించేది ఒక్క హెల్మెట్ మాత్రమే అని అన్నారు.
మీరు వాహనం పై బయటకు వెళ్ళినప్పుడు ఇంటి వద్ద మీ కోసం మీ భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారని మర్చిపోవదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి, గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, రిలీఫ్ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్టీసీ విలీనం లేకుంటే ఏప్రిల్ 22 నుంచి సమ్మె" – జేఏసీ అల్టిమేటం




**జేఏసీ నాయకులు గొలనకొండ వేణు.**
**నర్సంపేట ఏప్రిల్ 17 వుదయం ప్రతినిధి):**
నర్సంపేట ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని, లేదంటే ఈనెల 22 నుండి యథావిధిగా సమ్మె చేపడతామని నర్సంపేట డిపో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) స్పష్టం చేసింది. సమ్మె సన్నాహక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డిపో ప్రధాన ద్వారం వద్ద జేఏసీ నాయకులు మరియు కార్మికులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి", "2021, 2025 పీఆర్సీలు వెంటనే ప్రకటించాలి", "సమ్మెకు సిద్ధం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు గొలనకొండ వేణు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకే తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ విలీనం ప్రక్రియ 90 శాతం పూర్తయినప్పటికీ అపాయింటెడ్ డేట్ ప్రకటించకపోవడం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 28 నెలలు గడిచినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ఆర్టీసీ కార్మికుల సమస్యలపై దృష్టి సారించలేదని విమర్శించారు. సమ్మె చేయాలనే ఉద్దేశం కార్మికులకు లేదని, దానిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇతర నాయకులు శ్రీకాంత్, పాలన్, రవి మాట్లాడుతూ, ఎన్నో ఇబ్బందులు ఎదురైనా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులకే చెందుతుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను అమలు చేసి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్‌కు చెందిన శ్రీనివాస్, ఓరుగంటి కొమ్మాలు, శంకరయ్య, రఘువీర్, ఆకుల స్వామి, మంచిక మల్లికార్జున్, బొడిగె రాజు, బత్తుల శ్రీనివాస్, వేమునూరి గణేష్, బూర ప్రవీణ్ కుమార్, మంద రాజు, శ్రీలత, రాజేశ్వరి, సాంబయ్య, చారీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కాటారం ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)**
కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. సభ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ వేదిక ఏర్పాట్లు, ప్రాంగణ అభివృద్ధి, లైటింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఇన్‌చార్జిలకు మరియు అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేస్తూ, అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, విద్యుత్తు డిఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్‌లో స్పందించి ప్రాణాలను కాపాడండి



**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడం పౌరుల బాధ్యత.**
**హిట్ అండ్ రన్ కేసుల్లో 10 ఏళ్ల జైలు శిక్ష - 'అరైవ్-అలైవ్' అవగాహన సదస్సులో వెల్లడి**
**.జనగామ, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):**
: రోడ్డు ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' (తొలి గంట) అత్యంత కీలకమని, ఆ సమయంలో క్షతగాత్రులకు సరైన చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు 'గోల్డెన్ అవర్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథం, ప్రమాదం జరిగినప్పుడు భయపడి పారిపోకుండా, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి బాధితులను ఆసుపత్రికి తరలించాలి.
కఠిన చట్టాలు ప్రమాదం చేసి పారిపోవడం (హిట్ అండ్ రన్) భారతీయ న్యాయ సంహిత ప్రకారం తీవ్రమైన నేరం. దీనికి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి 'రాహవీర్', 'పీఎం రాహత్' పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోంది. అనంతరం కలెక్టర్, డీసీపీ చేతుల మీదుగా ఆటో, లారీ, పాఠశాల బస్సు డ్రైవర్లకు లైసెన్సులను పంపిణీ చేశారు. ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**నల్లబెల్లి, ఏప్రిల్ 17(వుదయం):**
చిన్నారులు, గర్భిణులు బాలింతల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అంగన్వాడీ సూపర్వైజర్ హేమలత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కన్నారావుపేట గ్రామంలో పౌష్టికాహారం ప్రాముఖ్యతపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మూర్తి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ. నిత్యం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా సీజనల్ వ్యాధుల బారి నుండి రక్షణ పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు.సర్పంచ్ మూర్తి మాట్లాడుతూ.గ్రామంలోని గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామంలో ఆరోగ్యంపై చైతన్యం కలిగించేలా సాగిన అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పెంచిందని హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా బొడిగ శీను



**వరంగల్, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) :**
జిల్లాలో జర్నలిస్టుల గుర్తింపు, సంక్షేమం కోసం పనిచేసే జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ కెమెరామెన్ బొడిగ శీను నియమితులయ్యారు.
గత రెండు దశాబ్దాలుగా ఎలక్ట్రానిక్ మీడియాలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించింది. బొడిగ శీను ప్రస్థానం అనుభవం
అనుభవం గత 20 సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్‌గా విశేష సేవలు. ప్రస్తుతం టీవీ5 (TV5) కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు.అవగాహన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉండే ఈ కమిటీ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై నిర్ణయాలు తీసుకుంటుంది. పారదర్శకత, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయడం.సంక్షేమం కోసం మీడియా ప్రతినిధుల హక్కులు, సౌకర్యాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం."అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తానని బొడిగ శీను తెలిపారు.రెండు దశాబ్దాల అనుభవం ఉన్న శీను నియామకం పట్ల వరంగల్, హన్మకొండ జిల్లా పాత్రికేయ సంఘాలు మరియు తోటి జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.